ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:30.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ బలం కష్టపడే తత్వం ఉన్న శక్తివంతులైన పౌరులే అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాద కార్యకలాపాలను సహించబోదని ఆపరేషన్ సింధూర్ ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇచ్చిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. శ్రీనగర్-జమ్మూ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు ప్రారంభించారు.
4. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ యాత్రను ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించారు.
5. ఐపిఎల్ క్రికెట్లో భాగంగా ఈ రోజు అహ్మదాబాద్ లో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ జట్లు తలపడుతాయి.

-------------------------------

**RAJNATH SECURITY SUMMIT**

భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాద కార్యకలాపాలను సహించబోదని ఆపరేషన్ సింధూర్ ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇచ్చిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో రాజ్‌నాథ్ మాట్లాడుతూ, గతంలోలాగా ఉగ్రదాడులు జరిగినప్పుడు కేవలం దౌత్యపరమైన ప్రకటనలకే పరిమితమయ్యే పాత మనస్తత్వం భారత్‌కు ఇక లేదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి, దానికి మద్దతు ఇచ్చే వారికి మధ్య ఎటువంటి తేడా ఉండదని పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ అంతర్జాతీయ

ఉగ్రవాదానికి కేంద్రమైతే, భారత్.. సమాచార సాంకేతికతకు హబ్‌గా మారిందని పేర్కొన్నారు.

**BYTE - RAJNATH SINGH**

మారుతున్న ప్రపంచ క్రమానికి అనుగుణంగా మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించేలా, విభేదాలు విధ్వంసానికి దారితీయని వ్యవస్థను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేశ రక్షణ దళాలలో అంతర్భాగమైందని, వ్యూహాత్మక సన్నద్ధతకు ఇది అనివార్యమని అభిప్రాయపడ్డారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో 38 వేల 424 కోట్లకు చేరాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 62% వృద్ధి అని తెలిపారు. కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను దేశవ్యాప్తంగా విస్తరించడం ద్వారా చిన్న పట్టణాల యువత కూడా ఏఐ రంగంలో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. జీపీయూ సామర్థ్యం పెంపు, ఫ్యూచర్ స్కిల్స్ ప్రోగ్రామ్స్, డేటా-ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా సాంకేతిక విప్లవంలో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

**NSD**

**------------------------------**

**AMIT SHAH - LADAKH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు లద్దాఖ్ లో పర్యటిస్తారు. రేపు బుద్ధ పూర్ణిమ సందర్భంగా  గౌతమ బుద్ధుని పవిత్ర అవశేషాల మొట్టమొదటి అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి, భగవాన్ బుద్ధుని అవశేషాలకు నివాళులర్పిస్తారని హోం మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**------------------------------**

**SHAH - GURU AMAR DAS**

సిక్కు మత మూడవ గురువు అయిన గురు అమర్ దాస్ జయంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అహంకారాన్ని త్యజించి, సేవ, అంకితభావం, దైవ నామాన్ని స్మరించుకునే మార్గాన్ని స్వీకరించేలా మానవాళికి స్ఫూర్తినిచ్చినందుకు సిక్కు గురువును అమిత్ షా స్మరించుకున్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, సమాన హక్కులు కల్పించడంలో గురు అమర్ దాస్ తీసుకున్న విప్లవాత్మక చర్యలను ప్రముఖంగా ప్రస్తావించారు. గురు సాహిబ్, దైవిక జీవితం, ఉన్నత ఆదర్శాలు మానవాళికి శాశ్వత స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

**NSD**

**------------------------------**

**PM - SANSKRIT SUBHASHITAM**

భారత్ బలం కష్టపడే తత్వం ఉన్న శక్తివంతులైన పౌరులే అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పౌరుల కష్టార్జితం ద్వారానే అభివృద్ధికి కొత్త బాటలు పడతాయని, ఒక సంస్కృత సుభాషితాన్ని పంచుకుంటూ మోదీ వివరించారు. పౌరుల నిరంతర శ్రమ వల్లనే దేశం స్వయం సమృద్ధి, పురోగతి దిశగా అగ్రశిఖరాలను చేరుకుంటోందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

**------------------------------**

**VAISHNAW-VANDE BHARAT-JAMMU**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు జమ్మూ తావి రైల్వే స్టేషన్ నుండి పొడిగించిన శ్రీనగర్-జమ్మూ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించారు. గతంలో శ్రీనగర్ నుండి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా వరకు మాత్రమే నడిచిన ఈ రైలు, ఇప్పుడు జమ్మూ తావి వరకు అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు.

శనివారం నుండి ప్రారంభం కానున్న ఈ రెగ్యులర్ సర్వీసులో కోచ్‌ల సంఖ్య 8 నుండి 20కి పెంచారు. దీంతో జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయం 5 గంటలు తగ్గుతుంది. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతల్లో కూడా పనిచేసేలా ప్రయాణికుల సౌకర్యార్థం ఇందులో అత్యాధునిక హీటింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు.

**NSD**

-------------------------------

**SHEKHAWAT - SOMNATH PARV YATRA**

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ యాత్రను ప్రారంభించారు. సోమనాథ్ ఆలయం భారతదేశపు ఆత్మగౌరవం, అజేయమైన స్ఫూర్తికి చిహ్నమని మంత్రి అభివర్ణించారు. ఎన్నిసార్లు కూల్చివేసినా మళ్ళీ తిరిగి పుంజుకునే శక్తిని ఈ ఆలయం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఈ యాత్రలో భాగంగా సుమారు 1,300 మంది భక్తులతో కూడిన ఒక ప్రత్యేక రైలు గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయానికి బయలుదేరింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ రైల్వే స్టేషన్ నుండి కేంద్ర మంత్రి షెకావత్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త, ఢిల్లీ సాంస్కృతిక శాఖ మంత్రి కపిల్ మిశ్రా కలిసి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు.

**NSD**

-------------------------------

**GOYAL- EXPORT TARGET**

2030-31 నాటికి ఎగుమతులను 2 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. వస్తువుల ఎగుమతులు 1 ట్రిలియన్, సేవల ఎగుమతులు మరో 1 ట్రిలియన్ డాలర్లుగా ఉండాలని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన సమీక్షా సమావేశంలో గోయల్ మాట్లాడుతూ... ఈ లక్ష్య సాధన మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. నిర్ణీత కాలపరిమితితో కూడిన కార్యాచరణ, సరఫరా, డిమాండ్ ఆధారిత వర్గీకరణ, పనితీరు అనుసంధానం ముఖ్యమైనవని

చెప్పారు. ప్రగతి పర్యవేక్షణకు  ఐటీ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించాలని, దీని ద్వారా కార్యదర్శి, మంత్రి స్థాయిల్లో సమీక్షలు జరగాలని సూచించారు.

**NSD**

------------------------------

**JAISHANKAR - IRAN**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరగ్చీ తో ఫోన్ లో సంబాషించారు. పశ్చిమ ఆసియాలోని ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించామని, ఈ అంశాలపై నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, పరస్పరం అందుబాటులో ఉండాలని తాము నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా జైశంకర్ తెలిపారు.

**NSD**

------------------------------

**WB - POLLING**

పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో **92.47 శాతం** ఓటింగ్ నమోదైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నమోదైన అత్యధిక ఓటింగ్ శాతం ఇదే కావడం విశేషం. ఏప్రిల్ 23న జరిగిన మొదటి దశలో 93.19 శాతం ఓటింగ్ నమోదు కాగా, నిన్న జరిగిన రెండో దశలో 91.66 శాతం పోలింగ్ నమోదైంది. ఈ రెండు దశల మొత్తం ఓటింగ్ శాతం 92.47 శాతంగా ఉంది.

ఓటింగ్ శాతంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పందిస్తూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో అత్యధిక పోలింగ్ శాతం నమోదైనందుకు రాష్ట్రంలోని ప్రతి ఓటరుకు కేంద్ర ఎన్నికల సంఘం సెల్యూట్ చేస్తోందని తెలిపారు. ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన చేపడతారు.

**NSD**

------------------------------

## VIETNAM PREZ VISIT

వియత్నాం అధ్యక్షుడు టో లామ్ మే 5వ  తేదీ నుంచి  నుండి 75వ  తేదీ వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇదే తొలి భారత పర్యటన. ఈ సందర్భంగా ఆయనతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధి బృందం రానుంది.

మే 6న రాష్ట్రపతి భవన్‌లో టో లామ్‌కు ఘనస్వాగతం లభిస్తుంది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. తన పర్యటనలో భాగంగా  రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమవుతారు. భారత్-వియత్నాం మధ్య చారిత్రక , నాగరికత సంబంధాలు బలంగా ఉన్నాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ద్వీపక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------------

## IMD - WEATHER

దేశవ్యాప్తంగా ఈ వారంలో పలు ప్రాంతాల్లో పిడుగులు, బలమైన గాలులతో కూడిన విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని హిమాలయ ప్రాంతాలు , ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని . అలాగే పశ్చిమ బెంగాల్ ,దక్షిణాది రాష్ట్రాల్లో కూడా నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బీహార్, జార్ఖండ్, ఒడిశా , ఈశాన్య రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని,ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక , **ఆంధ్రప్రదేశ్** రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూరవచ్చని  ఆ శాఖ తెలిపింది . కోస్తా

ఆంధ్రప్రదేశ్, కోస్తా కర్ణాటక, ఒడిశా , తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

**NSD**

**------------------------------**

**IPL**

ఐపిఎల్ క్రీకకెట్లో భాగంగా ఈ రోజు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

కాగా ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

**NSD**

**------------------------------**

**TRIPTI::ANJALI MP-I 30-04-2026**

**VIETNAM PREZ VISIT**

President of Vietnam, To Lam, will pay a State Visit to India from 5th to 7th May. He will be accompanied by a high-level delegation comprising several Ministers and senior officials of the Government of Vietnam. A strong business delegation will also accompany the visiting dignitary.

External Affairs Ministry said in a statement that this will be President To Lam’s first State Visit to India, after being elected as the President of Vietnam in April this year. President To Lam will be accorded a ceremonial welcome at the forecourt of Rashtrapati Bhawan on 6th May. Prime Minister Narendra Modi will hold wide-ranging discussions with President To Lam across the spectrum of bilateral relations as also on regional and global issues of mutual interest. President Droupadi Murmu will have a meeting with President To Lam. Other Indian dignitaries are also expected to call on President To Lam. President To Lam will also visit Bodh Gaya and Mumbai during his visit to India. Our correspondent reports that India and Vietnam share historical and civilisational ties, which have steadily

deepened over the years. President To Lam's visit coincides with the special occasion of the two countries marking the 10th anniversary of the elevation of relations to a Comprehensive Strategic Partnership. The engagement between leaders is expected to provide fresh momentum to the robust bilateral relations and open new avenues for cooperation between India and Vietnam.

**SUPARNA/MAIL/0756**

**TRIPTI MP-I 30-04-2026**

**IMD- WEATHER**

The India Meteorological Department has forecast widespread rainfall with thunderstorms, lightning and gusty winds across several parts of the country during the week. Heavy to very heavy rainfall is likely over Sub-Himalayan West Bengal and the northeast. Heavy rain is also expected today in parts of Gangetic West Bengal, and southern states. Meanwhile, Bihar, Jharkhand, Odisha and the northeastern states are likely to experience thunder squalls and thunderstorms and lightning may occur in parts of Delhi, Haryana, Punjab, Uttar Pradesh, Madhya Pradesh, Chhattisgarh, Karnataka and Andhra Pradesh. Hot and humid conditions are expected to continue in isolated pockets of Coastal Andhra Pradesh, Coastal Karnataka, Odisha and Tamil Nadu. **ADITYA/0746**

**TAPAN : SAPNA DP-I**

**30.04.2026**

**VAISHNAW-VANDE BHARAT-JAMMU**

Railway Minister Ashwini Vaishnaw today flagged off the extended Srinagar-Jammu Vande Bharat Express service from Jammu Tawi Railway Station. The train, which previously operated from Srinagar up to Shri Mata Vaishno Devi Katra, will now run upto Jammu Tawi. Union Minister of State Jitendra Singh, and Chief Minister Omar Abdullah was also present on the occasion.

The Regular services on the extended route will begin from Saturday. The train will now operate with 20 coaches instead of eight, which will significantly enhance the capacity, connectivity, and comfort. With the extension of Vande Bharat train, the passengers can travel between Jammu and Srinagar in less than five hours.

The semi high-speed Vande Bharat trains are equipped with modern passenger amenities and offer a faster, more comfortable and reliable journey through the scenic Kashmir Valley. The train has been specially

designed to operate in the region's challenging terrain and extreme cold conditions, ensuring smooth functioning even in sub-zero temperatures. The train is equipped with advanced heating systems to ensure comfort for passengers and drivers.

**<><>DIPENDRA/JAMMU/MAIL/1118 HRS**

**TAPAN DP-I 30.04.2026**

**RAJNATH SECURITY SUMMIT**

Defence Minister Rajnath Singh today said that Operation Sindoor gave a message to the world that India will not tolerate any terrorist activity under any circumstances. Speaking at the National Security Summit 2.0 in New Delhi, Mr Singh said that India is no longer the country that moves forward with that old mindset, where terrorist attacks happen on our soil, and we just keep issuing diplomatic statements. He reaffirmed the government policy of no distinction to be made between terrorism and its sponsors. He described Pakistan as a centre for International Terrorism and India as a hub of Information Technology.

**BYTE - RAJNATH SINGH**

Mr Singh emphasised the needs of the new world order and adapting governance according to its different dimensions. He also noted the need to move forward with even greater alertness in this changing world order. Further, highlighting the rapid changes in the era amid the West Asia Conflict, the Minister said that the country needs to adopt a system where every individual receives respect and dignity and where no differences take the form of disputes and no disputes become the cause of destruction. The Minister also highlighted the role of Artificial Intelligence in the country and said that the technology has become an integral part of India's forces. He added In this New World Order, AI is becoming an indispensable part of a country's strategic preparedness.

**BYTE - RAJNATH SINGH**

The Defence Minister also noted that India's defence exports reached a record 38 thousand 424 crore rupees in the financial year 2025-26, registering a growth of over 62 per cent compared to the previous year. He said efforts are being made to further enhance these figures. Mr Singh added that the government is working to democratise computing

infrastructure across the country, enabling youth in smaller towns to contribute to the field of Artificial Intelligence. He said initiatives such as expanding GPU capacity, FutureSkills programmes, and the establishment of Data and AI Labs reflect India's commitment to staying at the forefront of the technological revolution.

**BYTE - RAJNATH SINGH**

**<><>ROHAN/AMAN/1123 HRS**

**TAPAN DP-I**
**30.04.2026**
**SHEKHAWAT - SOMNATH PARV YATRA**

Union Minister of Culture and Tourism Gajendra Singh Shekhawat today said that the Somnath temple is the symbol of India's self-respect, resilience, and indomitable spirit. The Minister said this while inaugurating the Somnath Swabhiman Parv Yatra in New Delhi. Speaking on the occasion, Mr Shekhawat said that the move will motivate the citizens to take inspiration from India's past, from ancestors, and from the spirit of rising again even after being knocked down.

**BYTE - SHEKHAWAT -**

Under the Somnath Swabhiman Parv Yatra a special train carrying around one thousand three hundred devotees embarked on the journey to Somnath temple in Gujarat. The train was jointly flagged off by Mr Shekhawat, Delhi Chief Minister Rekha Gupta and Delhi Culture Minister Kapil Mishra from the Safdarjung Railway Station of the national capital. The event marks the commemoration of one thousand years of unwavering faith and devotion to Somnath Temple.

**AMAN/SAMARTH/1157 HRS**

**TAPAN DP-I 30.04.2026**
**PM - SANSKRIT SUBHASHITAM**

Prime Minister Narendra Modi today said that industrious and energetic citizens are the greatest strength of India. Sharing Sanskrit Subhashitam in a social media post, Mr Modi said that new paths of development are charted through the hard work of these citizens. The

Prime Minister added that with the efforts of the citizens, the country is touching the peaks of prosperity, self-reliance, and progress.

**<><>ROHAN/SAMARTH/1153 HRS**

**TAPAN DP-I**
**30.04.2026**
**SHAH - GURU AMAR DAS**

Union Home Minister Amit Shah today extended his greetings to the countrymen on the occasion of birth anniversary of Third Guru of Sikhism, Guru Amar Das. In a social media post, Mr Shah remembered Sikh Guru for inspiring humanity to renounce ego and embrace the path of service, dedication, and remembrance of the Divine Name. The Minister also highlighted revolutionary steps by Guru Amar Das in securing respect and equal rights for women in the society. He further wished that divine life and his lofty ideals of Guru Sahib remain an eternal source of inspiration for humankind.

**<><>SAMARTH/ROHAN/1152 HRS**

West Bengal has recorded a historic voter turnout of 92.47 per cent in the two-phase Assembly elections, the highest in the state since Independence. In Phase two, polling stood at 91.66 per cent as of 7.45 pm, while Phase one, held on April 23, recorded 93.19 per cent turnout. The combined participation across both phases was calculated at 92.47 per cent.

The state has a voter base of 6.81 crore. The Election Commission said, women voters slightly outnumbered men in participation, with 92.28 per cent as against 91.07 per cent participation of men voters.

Before this, West Bengal’s highest turnout was in 2011 Assembly elections at 84.72 per cent. Tripura holds the national record for highest poll participation with 93.61 per cent in 2013 Assembly Elections.

Counting of votes for West Bengal, Keralam, Tamil Nadu, Assam and Puducherry will be held on the 4th of next month.

**<><><>**

In a major boost to connectivity and tourism, Railway Minister Ashwini Vaishnaw will today flag off the extended Srinagar-Katra Vande Bharat Express service from Jammu Tawi Railway Station. Minister of State in the Prime Minister's Office, Dr Jitendra Singh will also be present on the

occasion. The train is currently running between Srinagar and Shri Mata Vaishno Devi Katra, has now been extended up to Jammu Tawi. The train will now operate with 20 coaches instead of eight, which will significantly enhance the capacity, connectivity, and comfort.

**<><><>**

Union Home Minister Amit Shah will be on a two-day visit to Ladakh, beginning today. In a social media post, Mr Shah said that during his visit, he will be attending the first ever international exposition of the holy relics of Lord Buddha, commencing on the 1st of May, on the occasion of Buddha Purnima. The Home Minister noted that devotees from different parts of the world will offer veneration to the relics of Lord Buddha in the exposition.

**<><><>**

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Mumbai Indians by six wickets at Wankhede Stadium in Mumbai last night.

Today, Gujarat Titans will take on Royal Challengers Bengaluru at Narendra Modi Stadium, Ahmedabad. The match will start at 7.30 PM.